రాగం : రచన :
తాళం : సంగీతం :
గానం :

# 142. కౌముది

ప॥ గగన కాంత మోవిపైన శరత్కాల కౌముది
వెలుగువాన తీరున భువిని కురుస్తున్నది

ఆ వెలుతురు తుంపరలో ఆ వెల్లువ జల్లులలో
నిలువెల్లా ఈ రేయికి మేను తడుస్తున్నది ॥గగన॥

చ॥1 నల్లని ఆ చీకటి తెర అల్లన తొలగించగానే
చంద్రరేఖలాంటి నుదురు కుదురుకుంది బింబమై
భావం ప్రకటించలేని రాతిరి శైలూషికి
వెలుగు ముద్దలా నిలిచెను వదనం శశిసదనమై ॥గగన॥

చ॥2 అమ్మగోరు ముద్దవేళ అతడు మేనమామలా
ప్రేయసి బిగి కౌగిలిలో తేనె చందమామలా
చెలి చెంతన లేనప్పుడు, విరహాగ్నికి శిఖలా
వన్నెలన్ని కలగలిసిన సిత వర్ణమయూఖలా ॥గగన॥